# రాజైన యోషియావలె మనం దేవుని వాక్యం యొక్క అధికారాన్ని గౌరవించాలి


పిల్లలకు బోధించేవారు A3b చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** పరిశుద్ధాత్మ దేవా, నీ వాక్యాన్ని హృదయ పూర్వకంగా అర్థం చేసుకొని దానికి లోబడునట్లు మా మనస్సులను వెలిగించు. ఇతరులు మా సంతోషంలో పాలుపంచుకొనునట్లు వారికి నీ వాక్యాన్ని విషదీకరించడానికి సహాయం చేయి.

**1. దేవుని వాక్యం నుండి నేర్చుకోవడానికి నీ హృదయాన్ని సిద్ధపర్చుకో**

**2వ దిన వృత్తాంతములు 34వ అధ్యాయం చదివి క్రింది విషయాలు కనుగొనండి.**

- దేవునికి లోబడడానికై యోషియా ఏ విధంగా మానవ మత సంప్రదాయాలను ఛేదించాడో కనుగొనండి.
  *(జవాబు కొరకు 3–7 వచనాలు చదవండి. అతడు ప్రజలు పూజించే దేవతా విగ్రహాలను విసర్జించాడు. మనం కూడా దేవుడు ఆశించే రీతిలో ఆయన మందను కాయాలే గాని మానవ సంప్రదాయం ప్రకారం కాదు)*
- దేవుని వాక్యాన్ని కనుగొనడానికి యోషియా మనుషులు ఎంత కష్టాపడ్డారో చూడండి.
  *(జవాబు : 8–15 వచనాలు చూడండి. ఆలక్ష్యం చేయబడిన దేవాలయపు శిథిలాలలో దేవుని వాక్యం మరుగున పడిపోయింది.)*
- ఈ నాటికీ వారి ప్రాంతీయ భాషలోకి దేవుని వాక్యం అనువాదం కాని ప్రదేశాలలో దేవుని వాక్యం మరుగుపర్చబడే ఉంది. చాలా మంది అనువాదకులు కచ్చితమైన చక్కని అనువాదం చేయడానికి ఎంతో శ్రమిస్తున్నారు.



**ప్రాచీన కాలంలో, చర్మపు కాగితాలపై చేతితో వ్రాసి వాటిని చుట్టలుగా చుట్టి భద్రపర్చేవారు.**

- యోషియా లేఖనాలు చదువుతున్నప్పుడు దేవుని సహాయాన్ని ఏ విధంగా కోరాడో కనుగొనండి.
  *(జవాబు: 21–28 వచనాలు చూడండి. విశ్వాసులమైన మనలో పరిశుద్ధాత్ముడు జీవిస్తూ మనలను సత్యంలోకి నడిపిస్తాడు. (యోహాను 16:13) మనం దేవుని వాక్యం చదువుతుండగా మన మనోనేత్రాలు వెలిగించబడాలని మనం ఆయనను అడగాలి. (ఎఫెసి 1:15–18))*
- యోషియా మీద దేవుని వాక్యం యొక్క అధికారం ఏ విధంగా ఉండింది? అతడేం చేశాడు?
  *(జవాబు : 30–33 వచనాలు చూడండి. మనం విశ్వాసం ద్వారా దేవుని ప్రత్యక్షతను పొందుతాం మరియు దానికి లోబడతాం)*

యేసు సాతానును ఎలా ఎదిరించాడో **మత్తయి 4:1–11**లో కనుగొనండి.

- సాతాను యేసును శోధించిన మూడు విధానాలేవి?

- ప్రతి శోధనకు జవాబుగా యేసు సాతానుతో ఏం పలికాడు?
- యేసు శోధించబడిన తర్వాత ఆయనకు పరిచర్య చేయడానికి ఎవరు వచ్చారు?

**వాక్యానికి నేపథ్యం**

- పరిశుద్ధాత్ముడు, దేవుని వాక్యం వ్రాయడానికి భక్తిగల మనుషులను ప్రేరేపించాడు (1 తిమోతి 3:16–17) వారు పాతనిబంధనను హెబ్రీ భాషలోను, క్రొత్త నిబంధనను గ్రీకు భాషలోను వ్రాశారు.
- హెబ్రీ భాష యొక్క లిపిని కుడి నుండి ఎడమకు చదువుతారు.

בְּרֵאשִׁית בָּרָא אֱלֹהִים אֵת הַשָּׁמַיִם וְאֵת הָאָרֶץ׃

- గ్రీకు భాషను ఎడమ నుండి కుడికి చదువుతారు.

Ἐν ἀρχῇ ἦν ὁ λόγος, καὶ ὁ λόγος ἦν πρὸς τὸν θεόν, καὶ θεὸς ἦν ὁ λόγος.

- వాక్య భాగాన్ని గూర్చి ఈ క్రింది విషయాలు మనకు తెలిసినట్లయితే, ఆ వాక్యాన్ని మనం చక్కగా అర్థం చేసుకోగలం.

  దానిని **ఎవరు, ఎవరికి, ఎందుకు** వ్రాశారు.

  దానిలోని సంఘటనలు **ఎప్పుడు, ఎక్కడ** జరిగాయి.

  దానిలో **ఎవరు** మాట్లాడుతున్నారు.

  మనం **ఏమి** చేయడానికి అది మనలను సిద్ధపరుస్తుంది.

ప్రాచీన ఇశ్రాయేలు జనాంగం యొక్క ఆచార వ్యవహారాలను, చరిత్రను వారి దేశం యొక్క భౌగోళిక లక్షణాలను మనం తెలుసుకొన్నట్లయితే బైబిల్‌లోని కొన్ని బాగాలను మరింత బాగా అర్థం చేసుకోగలం. ఈ విషయాలను పౌలు – తిమోతి కాపరులు అదనపు అధ్యయనంలో మీరు నేర్చుకోగలరు.

**2. మీ తోటిపనివారితో కలిసి వారంలో చేయవల్సిన పనుల ప్రణాళికను రూపొందించుకోండి.**

- మీ తోటిపనివారి సహాయంతో వారమంతా దేవుని వాక్యాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి కుటుంబాలకు సహాయపడండి.
- మీ ప్రాంతంలో విద్య మరియు అనువాద కార్యక్రమాలలో మీరే విధంగా సహాయపడగలరో తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన కార్యక్రమానికి ప్రణాళిక రూపొందించండి.**

- సందర్భానికి తగిన విధంగా సమకాలీన ఆచార వ్యవహారాకు సరిపోయే కార్యక్రమాలను ఎన్నుకోండి.
- ఆరాధన సమయంలో ప్రజలు పరిశుద్ధాత్మ ద్వారా వాక్యంలోకి నడిపించబడునట్లు ప్రార్థించండి.
- దేవుని వాక్యంలో బయలుపర్చబడిన సత్యాన్ని బట్టి ఆయనను స్తుతించండి. గత వారంలో వివిధ సందర్భాలలో సంతోషాన్ని మరియు పరిశుద్ధతను పొందడానికి తమకు పరిశుద్ధాత్ముడు వాక్యం ద్వారా ఏ విధంగా సహాయం చేశాడో, అందరితో పంచుకోమని మరియు సాక్ష్యమివ్వమని విశ్వాసులను కోరండి.

**యోషియా రాజు కథ చెప్పండి లేదా రూపకం ద్వారా ప్రదర్శించండి.**

- **2 దినవృత్తాంతములు 34వ అధ్యాయంలో**ని కథనాన్ని వివరించడానికి ఒక సహాయకున్ని / సహాయకురాలిని తయారు చేయండి.
- మొదట ప్రతి ఒక్కరిని జాగ్రత్తగా వినమని, దేవుని వాక్యం ఇశ్రాయేలు ప్రజల జీవితాలను ఏ విధంగా మార్చిందో కనుగొనమని చెప్పండి. వారేమి తెలుసుకొన్నారో చెప్పమని విశ్వాసులను అడగండి. పాఠం మొదటి భాగంలో

ఇవ్వబడిన ప్రశ్నలడగండి.

మనమనసులను వెలిగించడానికి పరిశుద్ధాత్ముడు దేవుని వాక్యాన్ని ఏ విధంగా వాడుకొంటాడో క్రింది నాటిక ద్వారా ప్రదర్శించండి.

**విద్యార్థి :** ఒక క్రొవ్వొత్తిని వెలిగించి, బల్లపై ఉంచి మరో వైపు చూస్తుండాలి.

**సైతాను :**

- నెమ్మదిగా నక్కినక్కి క్రొవ్వొత్తి వద్దకు వెళ్ళి దానిని ఆర్పివేసి వెకిలిగా, దుష్టత్వంతో కూడిన నవ్వు నవ్వాలి.
- విద్యార్థి కళ్ళకు గంతలు కట్టి, చేయి పట్టుకొని నా వెనుక నడువు అని చెప్పాలి.
- ప్రజల వైపు చేయెత్తి చూపుతూ క్రింది పద్యాన్ని చదవాలి లేదా కంఠతా చెప్పాలి.

"నా శత్రువుకు లోబడతారా మూర్ఖులారా! మీరు ధైర్యంగా చేస్తున్న ఈ రాజద్రోహాన్ని ఆపుతాను!
మనుషుల ఆచారాలను నేర్పించడం ద్వారా ఆయన వాక్యం నుండి మిమ్మల్ని తిప్పివేస్తాను.
ఎవరి పాత్రలో నుండి నరకాగ్ని కుమ్మరించబడుతుందో అతనితో భోజనానికి సాహసిస్తారా?!
మీకిదే హెచ్చరిక! నన్ను వ్యతిరేకించడం ఆపండి! లేకపోతే అగ్నికీలలు మిమ్మల్ని కాల్చివేస్తాయి.

**సువార్తికుడు : (గట్టిగా)**

- సైతానా ఆగు! లేకపోతే నీవు అగాధంలో పడిపోతావు!
- 2 కొరింథి 4:4 చదవండి (ఈ యుగసంబంధమైన దేవత మనకు గుడ్డి తనం కలుగజేస్తుంది)
- ఒక విద్యార్థి క్రొవ్వొత్తి వెలిగించి సాతాను మరియు విద్యార్థి ముందు బైబిల్ పై ఎత్తిపట్టుకోవాలి.

**సాతాను :** బాధగా అరుస్తూ కళ్ళను చేతితో మూసుకుంటూ "ఆ భయంకరమైన వెలుగును తీసెయ్యండి" అంటూ వెళ్ళిపోతాడు.

**సువార్తికుడు :** "ఇహలోకపు దేవత అయిన సాతాను నీ కళ్ళకు గంతలు కట్టాడు" (అని చెప్తూ విద్యార్థి కళ్ళకున్న గంతలు విప్పేయాలి)

**విద్యార్థి :** నా కళ్ళకు గంతలున్నట్టు నాకు తెలియనే లేదు. (బైబిల్ తీసుకొని యోహాను 16:13–14 చదువుతాడు)

**కంఠత వాక్యం :** అందరు కలిసి కంఠస్థం చేయండి. **మత్తయి : 4:4**

పద్యరూపంలో ఉన్న నాటికను ప్రదర్శించమని పిల్లలను కోరండి. వారేమైనా ప్రశ్నలడగాలనుకుంటే అడగమని చెప్పండి వచ్చే వారంలో చేయవల్సిన కార్యక్రమాలను ప్రకటించండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి 2 దినవృత్తాంతములు 30వ అధ్యాయం 5–6 మరియు 25–27 వచనాలు చదవండి. యేసు ఈ లోకానికి రాకముందు ఇశ్రాయేలీయులు, దేవుడు తమను ఐగుప్తు దాస్యం నుండి ఏ విధంగా విడుదల చేశాడో జ్ఞాపకం చేసుకుంటూ ఒక గొఱ్ఱెపిల్లను బలిగా అర్పించి ఆ తర్వాత ఆరగించేవారనీ, ఇప్పుడు మనలను మన పాపాల నుండి విడుదల చేయగల దేవుని గొఱ్ఱెపిల్ల యేసేనని వారికి వివరించండి.

**ఇద్దరు ముగ్గురుగా కూడి ప్రార్థించండి. ప్రణాళికలు రూపొందించుకొండి. ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net